మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

మల్లమ్మ అంతిమయాత్రలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, జనవరి 25: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొం దుగుల యాకయ్య తల్లి బొం దుగుల మల్లమ్మ(80) శని వారం అనారోగ్యంతో మృతి చెందా రు. సమాచారం తెలు సుకున్న మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, కొల్లూరు సోమయ్య, జోగు సోమనర్సయ్య, కారుపోతుల భిక్షపతి, హనుమంతు, మహేశ్, అంజయ్య, బొందుగుల సోమయ్య, శీల తిరుమ లేశ్, గండిపల్లి యాకయ్య, అబ్బయ్య, కారుపోతుల యాదగిరి, కృష్ణమూర్తి, జేరిపో తుల సాయిలు, నర్ర సోమశేఖర్ ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

తరిగొప్పుల, జనవరి 25: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం తెలిపా రు. స్థానిక బస్టాండ్ సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగు రవేస్తామని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని వారు కోరారు.

టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా విజయ్

రఘునాథపల్లి జనవరి 25: టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గోవర్ధనగిరికి చెందిన ముసిపట్ల విజ యిని నియమించారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలువల రాజ్‌కుమార్ శనివారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విజయ్ విలేకరులతో మాట్లాడు తూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేటు ఫాఠశాలల్లో టెన్నికాయిట్ క్రీడపై విద్యార్థులకు అసక్తి కల్పించేలా కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచుతానని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించేందుకు సహ కరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులకు సర్వీసుబుక్స్ అందజేత

సర్వీసు బుక్స్ ఇస్తున్న నాయకులు

బచ్చన్నపేట, జనవరి 25: మండ లంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2024-డీఎస్సీలో బాధ్యతలు స్వీక రించిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీ యూ మండల కమిటీ నాయకులు శనివారం సర్వీసు బుక్స్, డైరీలు అందించారు. ఈ సందర్భంగా ఏ ర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ టీచర్, దాత కొక్కు ప్రభాకర్ మాట్లాడుతూ ఉపా ధ్యాయుల సమస్యలను గుర్తించి పరిష్కరించేలా పోరాడే సంఘం పీఆర్‌టీయూ మాత్రమేనన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోళ్ల మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వంతెనపై ప్రమాదాల నివారణకు గ్రిల్స్ ఏర్పాటు

హైలెవల్ వంతెనపై ఏర్పాటు చేసిన గ్రిల్స్

దేవరుప్పుల, జనవరి 25: మండల కేంద్రంలోని వాగుపై ని ర్మించిన హైలెవల్ బ్రిడ్జి మూల మ లుపులో ప్రమాదాల నివారణకు బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ గ్రిల్స్ వేయించారు. మూల మలుపు వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోలేదు. గతంలో దేవరుప్పుల, గొల్లపల్లి, మన్‌పహడ్, మొండ్రాయి గ్రామాల్లో కోతుల బెడద నెలకొనగా స్థానికుల సమస్యను పరిష్కరించేందుకు సొంత ఖర్చులతో వాటిని పట్టించి అడవులకు తరలించేలా కృషి చేశారు. తాజాగా బ్రిడ్జిపై గ్రిల్స్ ఏర్పాటు చేయించడంతో స్థానికులు, వాహనచోదకులు ఏల సుందర్‌ను అభినందించారు.

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం

- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా
- జిల్లాలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

జనగామలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్/ దేవరు ప్పుల/బచ్చన్నపేట/తరిగొప్పుల/జఫర్‌గఢ్, జన వరి 25 : ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రా యుధం వంటిదని జిల్లా ఎన్నికల అధికారి, కలె క్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలె క్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథులుగా అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ హాజరై ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. సరైన వ్యక్తిని ప్రజాప్రతి నిధిగా ఎన్నుకోవడానికి ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 7,62,045 మంది ఓటర్లు ఉండగా, 865 పోలింగ్ కేంద్రా లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లా లో 18 నుంచి 19 ఏళ్ల వయ సున్న యువ ఓ టర్ల సంఖ్య 17,126 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఎన్నికల సంఘం థీమ్ 'నథింగ్ లైక్ ఓటింగ్..ఐ ఓట్ ఫర్ షూర్' (ఓటుకు మించి ఏదీ లేదు..ఖచ్చి తంగా నేను ఓటు వేస్తాను) నినాదాన్ని ప్రకటిం చినట్లు వెల్లడించారు. స్వీప్ విస్తృత కార్యక్ర మాల ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశా లలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదు, వినియో గంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులకు ఓటరు గుర్తింపు కార్డులతో పాటు జిల్లాలో ఉత్తమ బీఎల్వో లుగా సేవలందిస్తున్న పలువురు అంగన్‌వాడీ టీచర్లకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, డీఆర్డీవో వసంత, కలెక్టరేట్ ఏవో మన్సూరి, తహసీల్దార్ హుస్సే న్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఘనత అంబేద్కర్‌దే

జనగామ చౌరస్తా, జనవరి 25 : దేశ పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ఏర్పాటు చేసిన అవగాహన సద స్సులో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, అజయ్, మహేశ్, యాదగిరి, నరేశ్, దళిత సంఘాల నాయ కులు తిప్పారపు విజయ్ కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లాలో ఓటరు దినోత్సవ ర్యాలీలు

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బాలికల హై స్కూల్ నుంచి శివాజీ సర్కిల్ వరకు విద్యా ర్థులు ర్యాలీ నిర్వహించి మానవహారంతో పాటు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డీఎస్ వెంకన్న మాట్లాడుతూ ఐదేళ్ల కోసారి ఒకసారి వేసే ఓటును సద్విని యోగం చేసుకోవాలని కోరారు. తహ సీల్దార్ వెంకటేశ్వర్లు, నయా బ్ తహసీల్దార్ సదానందం, ఎస్సై రమేశ్, ఆర్ఐలు సతీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. దేవరుప్పులో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. మ ద్యం, డబ్బుకు ఆశ పడకుండా ఓటుహక్కును వినియో గించుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ లచ్చూనా యక్, ఎంపీవీ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు. బచ్చన్నపే టలో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు మాట్లాడారు. ఓటుతో నిజాయితీగల నాయకుడిని ప్ర జాప్రతినిధిగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట మల్లికార్జున్, బీఎల్‌వోలు పాల్గొన్నారు. తరి గొప్పుల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పా ఠశాలలో జాతీయ ఓటర్ల దివోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగే శ్వరాచారి, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్య దర్శి భాగ్యలక్ష్మి, మండల విద్యాధికారి జానకి, చిరంజీవి, అనిత, కృష్ణజ, అరుణ పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ ఖాసీంనాయక్, ఆర్ఐ అనిల్‌బాబు, హెచ్ఎం పద్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు 12 గ్రామాలు ఎంపిక

ఎర్రకుంటతండాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

జనగామ చౌరస్తా/జనగామరూరల్, జనవరి 25 : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం ప్రారంభించనున్న రైతుభరోసా, ఇంది రమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత (రేషన్) కార్డు పథకాల అమలుకు జిల్లాలో మండలానికి ఒక గ్రామం చొప్పున మొత్తం 12 గ్రామాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్, చిల్పూరు మండలం గార్లగడ్డ తండా (ఫత్తేపూర్), దేవరుప్పుల లకావత్ తండా టీ (మా ధాపురం), స్టేషన్ ఘన్‌పూర్‌లో తానేదార్‌పల్లి, జనగామ ఎర్రకుంట తండా (పెద్దపహాడ్), కొడకండ్లలో నీలిబండ తండా (మొండ్రాయి), లింగాలఘనపురంలో కొత్తపల్లి, నర్మెటలో బొమ్మకూరు, పాలకుర్తిలో తీగారం, రఘునా థపల్లిలో కన్నాయపల్లి, తరిగొప్పుల లోవాచ్యా తండా (అంకుషాపూర్), జఫర్‌గడ్ మండలంలో ఆల్వార్ బండ తండా (శంకర్ తండా)ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆది వారం జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జనగామ మండలం ఎర్రకుంట తండాలో మధ్యాహ్నం 2.30 గంటలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు వంటి నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో మంత్రి పర్యటన ఏర్పాట్లను జనగామ ఆర్డీవో గోపీ రామ్, గృహ నిర్మా ణ శాఖ పీడీ మాత్రునాయక్, తహసీ ల్దార్ హుస్సేన్, ఎం పీడీవో హరికృష్ణ, ఎంపీవో సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులు పర్యవేక్షించారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

జనగామ చౌరస్తా, జనవరి 25 : అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని జన గామ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాజా రెడ్డి మాట్లాడుతూ గ్రామ/వార్డు సభల్లో అధికా రులు విడుదల చేసిన జాబితాలో ఎక్కువ మొత్తంలో అనర్హులకు చోటు కల్పించారని ఆరో పించారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుగుణమ్మ, సోమయ్య, సాయన్న, శ్రీనివాస్, యాదగిరి, సదానందం, రమేశ్, కుమారస్వామి, శ్రీశైలం, యాకుబ్, సఖి, మల్లేశం, విజయ, రాజు, ఎల్లయ్య, యాకుబ్ పాషా, సమ్మయ్య, నాగరాజు, చంద్రమౌళి, వెంకటయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొ న్నారు.

ప్రజాపాలన గ్రామసభలు అట్టర్ ఫ్లాప్

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ సర్కారు నాటకాలు : బీఆర్ఎస్

సమావేశంలో మాట్లాడుతున్న పసునూరి నవీన్

మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యాకయ్య

పాలకుర్తి, జనవరి 25: కాంగ్రెస్ ప్రభు త్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామస భలు అట్టర్ ప్లాప్ అయ్యాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఎఫ్ఎస్సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ మరోసారి గ్రామ సభల పేరుతో ప్రజ లను మభ్యపెడుతున్నదన్నారు. గ్రామసభలను బీఆర్ ఎస్, బీజేపీ, ప్రజా సంఘాలు అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గు చేట న్నారు. గ్రామ సభల్లో ప్రజలే స్వచ్ఛందంగా తిరుగు బాటు చేశారన్నారు. పోలీసుల నిర్భందంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కలు సమీపించడంతో ఓట్లు దండుకోవడానికే కాంగ్రెస్ గ్రామ సభల పేరుతో ఎత్తుగడ వేస్తోందన్నారు. దరఖా స్తుల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తు న్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, బానోత్ మహేందర్, మామిండ్ల శోభన్‌బాబు, లకావత్ సురేశ్, నాగరాజు నాయక్, పసుల వెంకట్, దొంతమల్ల గణేశ్, కోల నారాయణ, కీర్తి రాజుకుమార్, శేరు వెంకన్న, రాజు మహ్మద్ పాల్గొన్నారు.

ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

పాలకుర్తి మండలంలోని తిరుమలగిరికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు చెరిపెల్లి యాకయ్య శనివారం హనుమకొండలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరా రు. ఈ సందర్భంగా యాకయ్యకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు ప్రారంభమయ్యాయన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాన న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కౌడగాని సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ బక్క నాగరాజు, గాదరి ఉపేందర్ పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : జడ్జి

జనగామ చౌరస్తా, జనవరి 25 : ఖైదీలు సత్ప్రవ ర్తన కలిగి ఉండాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి డీ రవీంద్రశర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సబ్ జైల్‌లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు అవగాహన కల్పించారు. రవీం ద్రశర్మ మాట్లాడుతూ జైలు నుంచి విడుదలైన ఖైదీలు సమాజంలో క్రమశిక్షణతో నూతన జీవితం ప్రారంభిం చాలన్నారు. ఖైదీల కేసును వాదించడానికి ఉచితంగా న్యాయవాదిని ప్రభుత్వం నియమిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిని వినియోగించుకోవాలని రవీంద్ర శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జీ శశి, అదనపు జూనయర్ సివిల్ జడ్జి కుమారి కే సందీప తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత, విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

విద్యార్థులకు బహుమతులిస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు, జనవరి 25 : యువతతోపాటు విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి లక్ష్యాలను సాధించాలని చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. శని వారం మండలంలోని పల్లగుట్ట ఉన్నత పాఠశా లలో జరిగిన క్రీడల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రీడల్లో విజేతలకు తన తండ్రి పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం రూ.16 వేల విలువైన బహుమతులు అందించారు. శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం నర సింహారెడ్డి, దేవస్థానం డైరెక్టర్ ఎనగందుల రత్నాకర్ రెడ్డి, చిర్ర నాగరాజు, కృష్ణ, అశోక్‌పాల్ పాల్గొన్నారు.

లింగంపల్లిలో క్రికెట్ పోటీలు

బచ్చన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు క్రీడ ల్లో రాణించాలని మద్దికుంట రాజారెడ్డి అన్నారు. శని వారం మండలంలోని లింగంపల్లిలో మద్దికుంట ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడైన రాజారెడ్డి కుటుంబ సభ్యులు క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతల్లో ప్రథమ బహుమతి రూ.5016, ద్వితీయ బహుమతి రూ.2016 గణతంత్ర దినో త్సవం రోజు అందిస్తామన్నారు.

హన్మంతాపూర్ స్కూల్‌కు వాటర్ ప్యూరిపైయర్ అందజేత

వాటర్ ప్యూరిపైర్‌ను అందిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

నర్మెట, జనవరి 15:మండలంలోని హన్మం తాపూర్ ప్రాథమిక పాఠశాలకు సాఫ్ట్‌వేర్ ఉద్యో గులు రూ.40 వేల విలువైన 100 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ప్యూరిపైర్‌ను శనివారం అందించారు. హెచ్ఎం దూడల రమేశ్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హె చ్ఎం సామల కమల మాట్లాడారు. విద్యార్థు లకు తమవంతుగా వైటెక్ సొల్యూషన్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనూష, శ్రావ్య, రోహిత, బందుగుప్తా వాటర్ ఫూ రిఫై ర్‌ను అందించడం అభినందనీయమన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మాట్లాడుతూ 14 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాం త విద్యార్థులకు సేవలందిస్తున్నామని తెలిపారు.

పాఠశాలకు వాటర్ ఆర్‌వో సిస్టమ్ బహూకరణ

బచ్చన్నపేట, జనవరి 25: మండలంలోని కొడవ టూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వీటెక్ సిజ్జెమ్స్ ఏసియా ప్రవేట్ లిమిటెడ్ సంస్థ రూ.60 వేలువైన 100 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ఆర్‌వో సిస్టమ్‌ను శనివారం అందించారు. ఈ సందర్భం గా సంస్థ ప్రతినిధి జొన్నల శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా వాటర్ ఆర్‌వో సిస్టమ్‌ను అందిం చామన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మాట అరుంధతి, ఉపాధ్యాయులు నర్సింహస్వామి, యాదగిరి, కిషన్, రఘుమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చినపెండ్యాల పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

చిల్పూరు : మండలంలోని చిన పెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్‌లోని వైటెక్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధులు ఆరు కంప్యూటర్లను శనివారం అం దించారు. పాఠశాల హెచ్ఎం గుడిమల్ల సంపత్ మాట్లా డుతూ గత యేడాది రూ.లక్ష విలువైన క్రీడా పరికరా లను, వాటర్ ఫిల్టర్‌ను అందించారని తెలిపారు. ఈ సం దర్భంగా సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించి ఘనంగా సత్కరించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

పాలకుర్తి జనవరి 25: పాలకుర్తి మండ లంతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ట్రాన్స్‌కో స్టేషన్ ఘన్ పూర్ డీఈ వై రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామ ఫీడర్‌కు ఏ ర్పాటు చేసిన ప్రత్యేక బ్రేకర్‌ను ఆయన ప్రారం భించారు. రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యేక ఫీడర్‌ను ఏర్పాటు చేశామన్నారు. గతంలో వ్య వసాయబావులకు, గూడూరు గ్రామానికి ఒకే ఫీడర్ ఉండేదన్నారు. సమస్య ఉన్నందున ఫీడ ర్ బ్రేకర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏఈలు రణధీర్‌రావు, సత్తయ్య, రామకృష్ణ, ఆచారి, రమేశ్, బాలాజీ, లక్ష్మణ్, సిద్ధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈ వై రాంబాబు

కోస్టా ఆన్‌లైన్ యాప్ పేరిట మోసం : ఇద్దరి అరెస్ట్

జనగామ చౌరస్తా, జనవరి 25 : ఆస్ట్రేలియాకు చెందిన 'కోస్టా వెల్ గ్రోన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్'లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చని జిల్లా ప్రజలకు ఆశ చూపి మోసం చేసిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు శని వారం ఏఎస్పీ చేతన్ నితిన్ తెలిపారు. జనగామ అర్బన్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనగామ జిల్లాలోని నర్మెట ఎస్సీ వసతి గృహంలో వంట మనిషిగా పనిచేసే తోకల శ్రీధర్‌యాదవ్ (సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామం), అదే గ్రామానికి చెందిన అక్ర ముద్దీన్‌తో కలిసి ఆస్ట్రేలియాకు చెందిన వెనిస్సా అనే కోస్టా యాప్ రూపకర్తను ఆన్‌లైన్ ద్వారా పరిచయం చేసుకున్నారు. ఈ యాప్‌ను ఆన్‌లైన్ లింక్ లేదా బార్ కోడ్‌తో రిజిస్టర్ చేసుకున్న వారు ఎంత ఎక్కువ డబ్బులు పెట్టుబడిగా పెడితే అంత పెద్ద మొత్తంలో తిరిగి వస్తాయని నమ్మించి జనగామ సమీపం లోని శ్రీసత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో జనాలను సమీకరించి ప్రచారం నిర్వ హించారు. యాప్‌లో 300 మందితో పెట్టుబడి పెట్టిస్తే బైక్, 600 మందిని చేర్పిస్తే కారును బహుమతిగా గెలుచుకునే అవకాశం ఉంటుందని అమాయ కులకు ఎరవేశారు. వీరి ఉచ్చులో చిక్కుకున్న పలువురు బాధితులు పెట్టుబడి పెట్టగా కొన్ని రోజులపాటు డబ్బులు తిరిగి వారి బ్యాంకు ఖాతాలో జమ య్యాయి. అత్యాశకుపోయిన పలువురు బాధితులు బయట మిత్తీలకు అప్పు లు తెచ్చి మరీ పెట్టుబడి పెట్టారు. అయితే, సంక్రాంతి పండుగకు కొన్నిరోజుల ముందు నుంచి డబ్బులు రాకపోవడంతోపాటు యాప్ పనిచేయడం నిలిచి పోయింది. దీంతో మోసపోయినట్లు గ్రహించిన పలువురు బాధితులు జన గామ అర్బన్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు జిల్లాలో బాధ్యులైన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. యాప్ రూపకర్త వెని స్సాను అరెస్ట్‌కు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

ఆలీంపూర్ జీపీ రికార్డుల తనిఖీ

బచ్చన్నపేట, జనవరి 25: మండలంలోని ఆలీంపుర్‌లోని గ్రామపంచా యతీ రికార్డులను డీఎల్‌పీవో వెంకటరెడ్డి శనివా రం తనిఖీ చేశారు. యాప్ ఇన్వెస్టన్‌లో భాగంగా గ్రామంలోని వార్డుల్లో పర్యటించారు. తాగునీటి సర ఫరా, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యంపై ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జీపీ సిబ్బందికి వెంకట్‌రెడ్డి సూచించారు. జనన మరణాల రిజిస్టర్లను నిర్వహించాలని కోరారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత బాగుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవతిగౌడ్. కారోబార్ మురళి, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకు క్రీడలు దోహదం

రఘునాథపల్లి జనవరి 25: క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేం దుకు గ్రామీణ ప్రాంత్రంలో నిర్వహించే క్రీడలు ఎంతగానో దోహదపడుతా యని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మండలంలోని రామరాయినిబంగ్లాలో శనివారం మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి, మానసిక వికాసానికి ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్, నాయకులు కోళ్ల రవిగౌడ్, నామాల బుచ్చయ్య, చెంచు రమేశ్, మినుముల వెంకట్‌రెడ్డి, సుధీర